REGD. NO. M. 3152 కృష్ణ పెన్న ప్రాజెక్టు ప్రత్యేక అనుబంధముతో వచ్చేవారం ESTD. 1930

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 39
★
28—9—51
శుక్రవారం

ఆంగ్లంలో ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# నమ్మినవారిని మోసముచేయుట న్యాయమా?

## ఆంధ్ర కాంగ్రెస్ సెలెక్షన్ కమిటీని ఎదుర్కొంటున్న ముఖ్యసమస్య

"కొత్తగా చేరుతూన్న అనుమానాస్పదులగు స్నేహితులకొరకు, మొదటినుంచీ మనతో వుంటూ, మనలనే నమ్ముకొన్న విశ్వాసపాత్రులగు పార్టీ స్నేహితులను, సహచరులను, వదలుకుంటామా? అవిధంగా మనపతనానికి మనమే - రంగాగారివలె - దారితీసుకుందామా? ఇదే ఆలోచనైతే ఘోరప్రమాదం మనందరకు వాటిల్లుతుంది జాగ్రత్తసుమా? అని ఆంధ్ర కాంగ్రెస్ ప్రముఖులొకరు తెనాలిలో ఆంధ్రకాంగ్రెస్ సెలెక్షన్ కమిటీ సభ్యులను హెచ్చరించారట.

దాంతో ఆంధ్రకాంగ్రెస్ సెలెక్షన్ కమిటీ వెనుదిరిగి చూచుకొంటున్నదట!

"మీరు తిరిగివస్తే కాంగ్రెసు టిక్కెట్టు యిప్పిస్తాము" అని ఆశలుపెట్టి, గౌతమీపెద్యేయముగా వారిని, వీరిని పోగుచేసుకవస్తూన్న ఒక ప్రముఖనాయకుని ప్రయత్నాలకు 'ఖదా రహో' చెప్పించారట.

ఈ పాలసీఫలితంగా కృష్ణాజిల్లాలో చల్లపల్లికిగాని, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యంగారికిగాని కాంగ్రెసు టిక్కెట్టులభించదట.

కర్నూలుజిల్లాలో శంకరరెడ్డి, శివారెడ్డి రామిరెడ్డిగారలకు; కడపజిల్లాలో కోటిరెడ్డి దంపతులలో యెవరో ఒకరికి కాంగ్రెసు టిక్కెట్టు లభించటం దుస్తరమట! పశ్చిమ గోదావరిజిల్లాలోగూడ ప్రజాపార్టీ వీడి తిరిగి కొత్తగా కాంగ్రెసులో దూరనవారికిగూడ వాతావరణం యేమంత అనుకూలంగా లేదట!

బయటకువెళ్ళి తిరిగిలోనికివచ్చి, టిక్కెట్టు యివ్వకపోతే మళ్లి యేముఖంతో బయటకు వెళ్తారు? కుక్కినపేనులా లోపలేపడివుంటారు అనే అంచనాగూడ యీపర్లపాలసీ అనుసరణకు ప్రేరకమౌతుందంటారు.

అదీగాక, కేంద్రపార్లమెంటరీ బోర్డులో సంజీవరెడ్డి వున్నారుగాబట్టి, ఆయనద్వారా అంతా సంబాళించుకోవచ్చుననే నమ్మకంగూడ, యీ సెలక్షన్లకు ప్రధాన ప్రోత్సాహకారణమని తెలుస్తోంది!

కాని ఆశించిన ఫలితాల నిస్తుందో లేక రియాక్షనే పుట్టుకొస్తుందో చూడవలసివుంది.

---

# నెహ్రూకాంగ్రెస్‌లో కళావిజయం

కాంగ్రెస్‌ను మరామత్ చేస్తానని అధ్యక్షపదవి వహించిన నెహ్రూగారి కాంగ్రెస్ వ్యవహారవిధాన విశేషమేమంటే, ఢిల్లీలోఅసంతృప్తిచెంది పంపివేయబడిన కళావారు, తిరిగా యింటికైనా చేరకముందే మరొక్క ప్రభుత్వం ఆహ్వానించి మంత్రిత్వం సమర్పించుకొంది. అటు ఆయన కుడిభుజంవంటియైన సంజీవరెడ్డిగార్ని వర్కింగ్ కమిటీలోనికి తీసుకోవటమేగాక, పార్లమెంటరీబోర్డుకుగూడ పంపిటోకి నామినేట్ చేశాడు. ఏమైనా రాబోవు ఎన్నికల దృష్ట్యా ఇది ఆవసరమైన చర్యయేమోపుద్దేశ్యం.

ఏది యేమైనా పిడితే బూరెల బుట్టలో పడ్డట్లు నెహ్రూకాంగ్రెస్ పునర్నిర్మాణంగూడ, యీవిధంగా కళావిజయంగానే పరిణమించింది దక్షిణాదికి సంబంధించినంతవరకు.

---

## 'కృష్ణా' పంపకంలో భాగాలు కుదిరాయి!

పశ్చిమకృష్ణా కాంగ్రెస్ నాయకత్వం నీదా నాదా అని నాల్గునెలలుగా కాకాని, చిట్టిగారలమధ్య నలుగుతూన్న పోటీ, రాజీగా అంతమైందనీ, యీరాజీ కుదర్చటంలో కళా దగ్గరనుండి అల్లూరివరకు, ఆంధ్రకాంగ్రెస్ నాయకులందరూ తీవ్రంగా కృషిచేశారని తెలుస్తోన్నది.

---

# కిద్వాయ్ కాంగ్రెస్‌ప్రవేశంతో-

రాజకీయాలలో ఏకీస్థిరత్వంలేదని కాంగ్రెస్ కాయం ప్రవేశించిన కిద్వాయి, యీ యేడాది కాలంలో, యెందరెందరినో తెరమీదకెక్కించి దింపి, లెక్కాప్రకారం తన రాజకీయనాటకం ఆడుతుంటూ వెళ్ళాడు.

కాని కిద్వాయి కాంగ్రెసుకాయ ప్రవేశముతో - ప్రజాపార్టీకి మాత్రం కుడిచేయివిరిగినట్లు అయింది. కాంగ్రెసులో మనుషులు మారటమే జరిగిందిగాని - మనసులు మారలేదుగాన యీ పరిస్థితిలో కాంగ్రెసులో తిరిగి చేరటం, కేవలం అవకాశవాద మౌతుందనుకుంటూన్న కృపలానీమాత్రం, తిరిగి యెవరు కాంగ్రెసులో చేరినా, తానుమాత్రం చేరటంలేదని యేనాడో చెప్పాడు. కాంగ్రెసుపూర్తిగా మరామత్తైనా, తపస్సు చేసుకుంటాగాని మళ్ళి కాంగ్రెసులో మటుకు చేరవన్నాడాయన.

అధ్యక్షస్థాన చలనంతప్ప మార్పేమీజరగ లేదనీ; కిద్వాయిలాంటిపోయినా, తానుమాత్రం, ఏకాకిగానైనా, ప్రతిపక్షం నడుపుటకే కృపలానీ నిశ్చయించుకున్నాడట.

ఇటు రంగా-ప్రకాశంలో కాంగ్రెసులోనికి రమ్మన్నా పోవాలనే వుత్సాహంలేదట!

కాబట్టి, యీ దెబ్బతో జారుకుపోయిన అవకాశవాదులు పోగా మిగిలినవారినే పెట్టుకొని యీ ముగ్గురునాయకులు కలిసికట్టుగా పనిచేసుకుంటారట.

కిద్వాయ్ తిరోగమనానంతరం పరిస్థితుల దృష్ట్యా ఆంధ్రలో రంగాగారిప్రజాపార్టీతో ప్రకాశంగారిపార్టీ మరింత సన్నిహితమైందనీ, అసలు యీయిరువురికలసి కట్టుగా రాష్ట్రంలో తిరిగి, పనిచేసుకుంటారని తెలుస్తున్నది.

---


## 'రత్నమంజీరం'

అను

మా చిత్రంలో ప్రధానభూమికలు ధరించుటకు విద్యావంతులైన నటీ - నటులు కావలెను. వయస్సు-యెత్తు-విద్యార్హతలు మొదలగు వివరములతో మీ ఫోటోలను ఈ మాక్రింది చిరునామాకు పంపవలెను.

మల్లేశ్వరీ పిక్చర్సు,
85.బి ఉస్మాన్ రోడ్డు,
టి. నగరు మద్రాసు-17.



# గొప్ప పాటకచ్చేరి

నెల్లూరు హరిజన బాలికా హాస్టలు నూతనభవన నిర్మాణ సహాయార్థం.

30—9—51 ఆదివారం సా॥ 6 గం॥కు

బాలరాజు - జీవితం - నవజీవనం మొదలైనచిత్రాల్లో నటించి కీర్తిగడించిన

## శ్రీమతి యస్. వరలక్ష్మి

(సినిమాస్టార్) గారి పాటకచ్చేరి
కస్తూరిదేవి విద్యాలయం ఆవరణంలోని పెండాల్లో జరుపబడును

గౌ॥ శ్రీ బి. పరమేశ్వరన్‌గారు (హరిజనమంత్రి) అధ్యక్షత వహింతురు.

ఎల్లరు విచ్చేయ ప్రార్థన

రూ 25/- 10/- 5/- 3/- లు.

టిక్కెట్లు:- శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలోనూ, సుబేదారుపేటలో శ్రీ అన్నపూర్ణమ్మగారి ఇంటివద్దనూ దొరకును.

ప్రెసిడెంటు, తిక్కవరపు రామిరెడ్డి.

సెక్రెటరి, అల్లాడి అన్నపూర్ణ.

# కాల్మినో

బాల సంరక్షణి



[illegible]

# బజారుధరలకంటే

చాలా తగ్గింపు ధరలలో అన్ని రకముల వస్త్రములు యిప్పుడే వచ్చియున్నవి.

ఒక్కతూరి చూడండి.

మహాలక్ష్మీస్టోర్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు.


# మన్నేరుకు మరొక ముక్కుతాడు

## అర్ధ శతాబ్దినాటి కల కార్యరూపం దాల్చింది

## 48 లక్షలతో రాళ్లపాడు ప్రాజెక్టు

శ్రీ బత్తెన పెరుమాళ్లనాయుడుగారి శాసనసభ్యత్వం సార్థకమైంది. పదేళ్ల శాసన సభ్యత్వంలో కేవలం చెప్పుకోదగ్గ కార్యం ఒకటైనా సాధించుకోగలిగినాడంటే ప్రశంసాపాత్రుడే కదా! 48 లక్షల వ్యయంతో 11 వేల ఎకరాల సాగుకు ఉపకరించే రాళ్లపాడు ప్రాజెక్టును సాధించాడు. దాని ప్రారంభోత్సవం 13 తేదీ ఇరిగేషన్ మంత్రి శ్రీ భక్తవత్సలంగారు జరిపారు. ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

ఈ ప్రాజెక్టు 56 సంవత్సరాల నాటికల నేడు కార్యరూపం దాల్చింది. దీని ప్రస్తావన 1895 లో ప్రారంభమైంది. క్రిందటి సారి దాపడి, కృష్ణా పెన్నార్ ప్రాజెక్టుకు సమన్వయంగా, యీ ప్రాజెక్టు తుదిరూపం యీ సంవత్సరం నిర్ధారింపబడి, నిర్మాణం ప్రారంభమైంది.



శ్రీ బత్తెన పెరుమాళ్లనాయుడు

ఈ ప్రాజెక్టులో నిర్మాణం, కలిగిరి ఒలేటి వారిపాలెం రోడ్డు మన్నేరు వద్ద కలువాయి పోటు నిర్మాణమౌతుంది. దీనికి 6 మైళ్ల క్రింద ఒక ఆనకట్ట నిర్మించి రిజర్వాయర్ ద్వారా రాళ్లపాడు, మాదవరం చెరువులకు నీటిని సరఫరా చేయుదురు. దీనికి దాదాపు 11 లక్షలు ఖర్చు కాగలదు. దీనిక్రింద 2,825 ఎకరాల మాగాణి కాగలదు. రాళ్లపాడు ప్రాజెక్టుకు యిది ప్రథమసూత్రం. రెండవభాగం ప్రాజెక్టు. దీనిక్రింద 8,175 ఎకరాలు మాగాణి కాగలదు. దీనికి మొత్తం 18 లక్షలు ఖర్చు కాగలదు.

రాళ్లపాడు ప్రాజెక్టు క్రింద పామిపేట, చినపవని, పాలెటవల్లి, ఆనిబోయినపల్లి, వాలేటి కావిపాడు, వెంకంపేట, జనిరెడ్డిపాళెం, గుడ్లూరు, గుండ్లపాళెం మొదలైన గ్రామాలు బాగుపడగలవు.

ఈ ప్రాజెక్టు క్రింద ప్రతి సంవత్సరం 4088 టన్నుల ధాన్యం అధికంగా, అంటే 12 లక్షల 25 వేల రూపాయల విలువగల ధాన్యం ఉత్పత్తి కాగలదు.

మన్నేరు ఆధారంగా కనిగిరి తాలూకాలో మోపాడు ప్రాజెక్టు 1928 లో నిర్మాణమై వుంది.

మంత్రులు భక్తవత్సలం, గోపాలరెడ్డి గారలు తమ ఉపన్యాసాలలో, ఇలాంటి నీటి పారుదలల విషయంలో ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తున్నదని, ధనాభావం వల్ల అన్నీ ఒకేసారి చేయలేమని, యిలాంటి ప్రాజెక్టుల వల్ల లాభపడే రైతులు, వారి లాభంలో ప్రభుత్వానికి కొంత భాగం ఇవ్వడం ధర్మమని, అందువల్ల తాము విధించు అభివృద్ధి పన్ను రైతులు చెల్లించవలసి వుంటుందని లేనియెడల యిలాంటి అభివృద్ధి కార్యాలు తలపెట్టలేమని సూచించారు.

బత్తెన పెరుమాళ్లనాయుడుగారు మాట్లాడుతూ, దీనివల్ల నష్టపడే రైతులకు తగిన పరిహారం యివ్వవలసి వుంటుందని చెప్పారు.


పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్సు

11, దక్షిణమాడవీధి — మైలాపూరు — మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, [illegible] | తిరుచునాపల్లి బ్రాంచి: 15, [illegible] P.O

— అన్ని మందులషాపులలోను దొరుకును —


## ★ వెలుగులోని వ్యక్తులు ★

ఆధునిక భారత మహాపురుషుల్లో భీష్మ వంటివాడు శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య!

ఈ రాష్ట్రేతరాంధ్ర పుత్రుని 91 వ జన్మదినోత్సవం గతవారంలో బొంబాయి నగరమందు బ్రహ్మాండంగా జరిగింది. ఒక సాధారణ ఇంజనీరుగా బొంబాయి పబ్లిక్ వర్క్సు శాఖలో ప్రవేశించి, చివరకు సూపరింటెండెంటు ఇంజనీరుగా, 1908 లో పదవినుండి విరమించారు. ఆతర్వాత హైదరాబాదులో కొంతకాలం వుండి, పిమ్మట మైసూరులో 1912–24 వరకు దివానుగావుండి ప్రఖ్యాతి వహించారు. ఇంజనీరింగులో ఈ మహనీయుడు ప్రదర్శించిన ప్రతిభావిశేషం అపురూపమైనది.

విశాఖపట్టణంలో హార్బరు కట్టాలని ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమైంది. గోడలు కట్టుతూవుంటే, సముద్రం వాటిని దిగమింగుతూవుండేది. ఇలావుండగా ప్రభుత్వం కోరికమీద, శ్రీ విశ్వేశ్వరయ్య అక్కడికి వెళ్లి పరిశీలించి, "[illegible]" అనేచోట మూడు పాడైపోయిన ఓడలను ముంచేయమని, సలహా ఇచ్చారు. అలాగే ప్రభుత్వం చేసింది. అంతట ఆ ఓడలు మునిగిన చోటులో సముద్రం మెట్టకెక్కి— ప్రక్కగా హార్బరు కట్టడం ఎంతో సులభమైంది.

—ఇట్టివే ఇంజనీరింగులో ఈ మహనీయుడు ప్రదర్శించిన చాతుర్యాలు లెక్కకు మించినన్ని వున్నాయి. ఆయన సహస్ర మాసజీవి కావాలని స్వతంత్ర భారతి ఆకాంక్షిస్తోంది.

* * *

భూములు లేనివారికి, భూస్వాములవద్ద నుండి భూములు పుచ్చుకొని పంపకం చేస్తూవున్న వినోబాభావే ఉద్యమానికి ఉత్తర భారతంలోకూడా మంచి ప్రోత్సాహం కనపడుతూవుంది.

శ్రీ వినోబా స్థిరసంకల్పుడు. న్యాయం కోసం పోట్లాడటంలో అతడు గురువునే కాదు, దైవాన్ని కూడా ధిక్కరిస్తాడు. గాంధీజీకి, అతనికి ఒకసారి వెల్లుల్లిపాయ విషయంలో ఏదో తగూ తలెత్తింది. అంతట, గాంధీజీచే తనవాదాన్ని ఒప్పించటానికి వినోబా వారం రోజులు ఉపవాసం చేశాడు. అంతట గాంధీజీ, రాజకీయ వ్యవహారాన్ని అవతలపెట్టి, వెల్లుల్లిని సేవించి, దాని గొప్పదనాన్ని పరీక్షించి, వినోబా వాదాన్ని అంగీకరించారు. అంతట వినోబా తన ఉపవాస వ్రతాన్ని విరమించారు. గాంధీ, వినోబాల "సత్యసంశోధన" కార్యక్రమాలన్నీ ఇట్టివే చాలావున్నాయి. అయితే, ఇవన్నీ వారిరువురి మధ్యనే జరిగేవి. అందుచేత ప్రపంచానికి అంతగా తెలియవు.


కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు - మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె



[illegible]

ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమును ప్రశాను రంజకమును ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసుల ఆనందము నొందుడు.

[illegible]

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

Agents-Anglo-Indian Drug & Chemical Co., BOMBAY.

# 'స్త్రీలకు ప్రత్యేకవిద్యావిధానం, విద్యాలయాలు ఎంతేని అవసరం'

## మంత్రి మాధవమీనన్ ఉద్ఘాటన

—:0:—

సత్యాగ్రహోద్యమ జ్వాలాగ్ని గుండంనుండి ఉద్భవించిన శ్రీ కస్తూరిదేవి బాలికా పాఠశాల "ఇంతింతై,........వటుడింతై" అన్నట్లు, ప్రాథమిక విద్యాలయంగా ప్రారంభమై, నేడు ఒక గొప్ప మహిళా విద్యాపీఠంగా విరాజిల్లుతోన్నది. శ్రీ ప్రకాశం పంతులుగారి అధ్యక్షతన 1928 లో, విజయదశమి మహోత్సవం నాడు, నిరాడంబరంగా ప్రారంభమైన విద్యాలయం, అభివృద్ధినొంది, వికసించి, వ్యాప్తిచెంది, స్త్రీజనకల్యాణ క్షేత్రముగా మారిందీనాడు.

ప్రకృతి రామణీయకమైన దృశ్యాలతో, సుందర నందనంలా, శోభిల్లుతూన్న సుమారు 20 యకరాల ఖాళీ స్థలంలో, గొప్ప భవనాలు కట్టడాలతో, యీనాడా విద్యాలయం పదారు లక్షల విలువగల ఆస్తితో, విరాజిల్లుతూన్నది. ఈ విద్యాలయ నిరంతరాభివృద్ధికి ఏకైక ధ్యానంతో కృషి సల్పిన శ్రీ పొణకా కనకమ్మ గారు, తదితర ప్రముఖులందరి చేయూతతో, ఆ విద్యాలయము లక్షాధికరూపాయల విలువగల నూతన భవన ప్రవేశోత్సవము, రజతోత్సవములు జరుపుకున్నది మొన్న 21, 22 తేదులలో—

నూతనభవన ప్రారంభోత్సవం జరిపారు, 21 తేదీ ఉదయం 10.20 లకు, దీనికి కొంచెం ముందుగా సాధ్వీమతల్లి శ్రీ కస్తూరిబా తైలవర్ణ చిత్రపటమును మంత్రివర్యులు శ్రీ గోపాలరెడ్డిగారు ఆవిష్కరించిరి. ఈ చిత్రపటాన్ని ఇటీవలనే బొంబాయిలోని సుప్రసిద్ధ ఆంధ్ర చిత్రకారులు శ్రీ దావలి నాగేశ్వరరావుగారు విద్యాలయమునకు బహూకరించారు.

మాధవమీనన్ సతి, మలబార్‌లో ప్రముఖ కాంగ్రెస్ దేశసేవిక, శ్రీమతి కుట్టియమ్మాళ్



## కస్తూరిదేవి విద్యాలయ నూత్నభవన ప్రారంభోత్సవం

విద్యాలయావరణంలో, జాతీయపతాక ప్రతిష్టించి, జండా వందనం చేశారు.

రంగు రంగు దుస్తులతో, ముస్తాబైన విద్యార్థినులందరు బారులుతీరి నిల్చుండి, జయ జయ ధ్వానములు సల్పుచుండగా శ్రీమతి కుట్టియమ్మాళ్ ప్రతిష్టించిన జాతీయపతాకం, భారత భూభాగంపై తేజరిలు పుష్పవర్షం కురిపిస్తున్నారో యన్నట్లు పూలు విరజల్లుతూ, అంబర వీధిన గర్వోన్నతియుతంతో రెపరెప లాడుచున్నది.

## విద్యాలయం త్వరలో కళాశాలగా రూపొందాలని ఆశీస్సులు

### నూతనభవనం

వదాన్యుల భూరి విరాళాలతోను, గానకోకిల శ్రీమతి ఎం. యస్. సుబ్బులక్ష్మి ఉదాత్తత వల్ల గత సంవత్సరం ఆమెగారి పాటకచ్చేరీతో వసూలైన సుమారు 127 వేల రూపాయల ద్రవ్యంతో యీ నూతన భవనం కట్టడం ప్రారంభమైంది. భవనము కట్టుబడి చురుకుగా జరిగింది. ఇందు ఆరుతరగతులు పెట్టుటకు విశాలమైన గదులు, 500 మంది ఒకేపర్యాయం సమావేశమగుటకు వీలైన రెండు హాల్సుతో, యీ నూతనభవన నిర్మాణం, యింజనీయర్ కోదండ రామిరెడ్డిగారి ప్రత్యక్ష యాజమాన్యమున జరిగింది.

ఈ నూతనభవన ప్రవేశోత్సవం జరుపుటకు మద్రాస్ విద్యాశాఖామాత్యులు శ్రీ కె. మాధవమీనన్, వారిసతీమణి శ్రీమతి కుట్టియమ్మాళ్ గారలు విచ్చేశారు. ఆనాటిసభకు ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

జిల్లాలోని పురప్రముఖులు, అధికారులు, అనధికారులుమాత్రమేగాక, జిల్లా నలుమూలల నుండి ప్రముఖులు పలువురు విచ్చేశారు. స్త్రీలు హెచ్చుగా పాల్గొన్నారీ పుణ్యవేళలో,

### ప్రారంభోత్సవం

హిందూవైదికాచార సమ్మతంగా నిర్ణయింపబడిన శుభముహూర్తంబున, పండిత ఋత్విక్కుల వేదఘోషమధ్య, శ్రీ మాధవమీనన్ గారు

అతిరమ్యంతరమ్మైన ప్రత్యేకంగ నిర్మింపబడి, చాందినీతో అలంకరింపబడిన చలువ పందిరిలో, శ్రీ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో నాయకులు విద్యార్థులనుద్దేశిస్తూ ప్రసంగించారు.

### శ్రీ మాధవమీనన్ ప్రసంగం

సభా ప్రారంభకులు, శ్రీ మాధవమీనన్ గారు తమకీ విద్యాలయంతో, అధికారసంబంధమేగాక, రక్తసంబంధమైన స్నేహంగూడ కలదన్నారు. "మంత్రిగా అధికారహోదాలో విద్యాలయంతోగల సంబంధంకంటే గూడ, నా భార్యకు సన్నిహిత బంధువు అయిన శ్రీమతి అమ్ముస్వామినాథన్‌చే, ఆదిలో ప్రారంభింపబడిన విద్యాలయమగుటచే, రక్తసంబంధమైన ప్రేమాదరము లెక్కువున్నాయి నాకీ విద్యాలయంపట్ల అన్నారు.

వెనకటికాలంలో వేలతరబడి విద్యార్థులకు ఆకాలపు గురూత్తములు చెట్లక్రింద చదువులు చెప్పేవారన్నారు. "వశిష్టుడు పదివేలమంది విద్యార్థులకిట్లే చెట్లక్రిందనే చదువులు చెప్పేవారట. అది ఎలాసాధ్యమైందో దురూహ్యం. వారిని ఆదర్శంగా చెట్లక్రింద చదువు చెప్పాలో నమ్మవచ్చునుకున్నా మనకు చెప్పుకోదగినంతగా పెద్ద వృక్షాలుగూడలేవు. ముఖ్యమంత్రి వన మహోత్సవములు జరిపించవలసివచ్చె!"

### తడికెలబళ్లు తగవు

"ఈకాలపు చదువు, ఆకాలంవలె వానాకాలపు చదువుగాదు. సైన్సు వృద్ధిచెందుతూన్న యీరోజులలో విద్యాలయాలలో పెద్ద పెద్ద లాబొరేటరీలు, పఠనాగారాలు అవసరం. వాటిని భద్రపరచటానికిగూడ పక్కా భవనాలు అవసరం. ఆర్థికదృష్ట్యా చూచినా గూడ తాత్కాలికమైన తడికెల బల్లకన్నా, యిలాంటి పక్కాభవనాలే లాభదాయకము. కావుననే 1948 కి పూర్వంలేని విద్యాలయ భవన నిర్మాణం గ్రాంట్లు యిస్తూవచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈసంవత్సరం విద్యాలయ భవననిర్మాణ గ్రాంటులక్రింద 20 లక్షలరూపాయలు కేటాయించాం. నిజమే యిది తక్కువ మొత్తంగా కనిపించవచ్చు, రాష్ట్రి అవసరాలతో పోలిస్తే.

### కొత్తపలకమీద ఓనమాలు

"కాని శతాబ్దాలనాటి దాస్య శృంఖలాలు పగులగొట్టుకొని, కొత్తపలకమీద ఓనమాలతో ప్రారంభించినట్లు, స్వపరిపాలనను మనం ప్రారంభించుకున్నాము. ప్రస్తుత జగద్గమనంలో పోల్చిచూస్తే, అన్ని రంగాలలోను అన్నీ ముఖ్యావసరమైన పనులుగానే కనిపిస్తాయి. ఇరిగేషన్, విద్య, వైద్యం, శాంతి భద్రతల సంరక్షణ, రోడ్లు యిలా ఒకటేమిటి అన్నీ కొరతే! అన్నిరంగాలలోనూ జరుగవలసినపని చాలావుంది. కాని అవసరాలకు తగినంత ధనస్తోమతు లేనికారణాన, ప్రయోజనాత్మక కార్యకలాపాలలోగూడ ముందు వెనుకలు నిర్ణయించుకోవలసి వచ్చింది.

"విద్యాలయ భవన నిర్మాణం ప్రధానావసరమే అయినా, అందుకుగా ప్రభుత్వం పూనుకొని, ప్రత్యేకంగా పన్నువేస్తే, విమర్శిస్తారు, శక్తికి మించి పన్నులు వసూలు చేస్తున్నారని.

ప్రభుత్వ గ్రాంటులతోనే విద్యాలయాలు నిర్మించుకోవాలంటే, ప్రస్తుత పరిస్థితులలో, అనేక తరాలు వేచియుండవలసి వస్తుంది. అంతకాలం మన పిల్లలు చదువు లేకుండా వుండాలసిందేనా?

"కావునే వదాన్యులు, సంపన్నులు ముందుకువచ్చి, యిలా విరాళాలరూపేణా విచ్ఛికంగా తమలోతాము యిలా "చందాలనే పన్నులు" వేసుకొని, విద్యాభివృద్ధికి పాటుపడటం మహదావహం.

"ప్రభుత్వం యీ విద్యాలయ భవననిర్మాణానికి 25 వేల రూపాయలకు మించి గ్రాంటు యిచ్చింది. ఇంకా పదివేలు అచిరకాలంలో వస్తుంది. కానీ అది సరిపోయిందా? మొత్తం ఖర్చులో నాల్గోవంతుకు గూడ చాలదే? కావున స్థానిక ప్రజలు ఉత్సాహంతో, తమకు తామే ముందుకువచ్చి, తమ బాలబాలికల

—కొరక 10 వ పేజీలో



# సామాజికోన్నతికి విద్యాలయాలే పునాదిరాళ్లు

శ్రీ కస్తూరిదేవి విద్యాలయం రజతోత్సవము

కస్తూరిదేవి విద్యాలయం ప్రారంభమంగా స్థాపించబడింది 1923 లో. మాజెండ్లక్రిందే యీ రజతోత్సవములు జరుగవలసియుండెను. రజతోత్సవ కానుకగా నూతనభవనం నిర్మించాలనే పట్టుదల హెచ్చయి, యీనాటికి వారి కోరిక యీడేరింది.

మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్రీ పలగాని చంద్రారెడ్డిగారి అధ్యక్షత క్రింద రజతోత్సవములు 22 తేదీన జరిగాయి.

ఉదయం ఆంధ్ర విశ్వవిద్యాలయోపాధ్యక్షులు, రజతోత్సవములను ప్రారంభిస్తూ, ప్రస్తుత విద్యావిధానాన్ని సమీక్షించి, ముఖ్యంగా స్త్రీలకు యేలాంటివిద్య కావాల అనేవిషయమై సాకల్యంగా చర్చించారు తమ ఉపన్యాసంలో.

తెలుగునాడు నడిబొడ్డువంటి గుంటూరు సీమలో ఉద్భవించియూ శ్రీ కృష్ణగారు తెలుగులో మాట్లాడలేకపోవటం, విద్యార్థినులకు వింతగా కనిపించినా, విషయగ్రహణ పారీణులకు మాత్రం వీనులవిందుగ వుండకపోదు.

## కృష్ణాగారి వుపన్యాసం

మాతృదేవియనబడు స్త్రీ, పసిబిడ్డలకు సహజమైన వుపాధ్యాయిని. పిల్లల గుణగణముల తీర్చిదిద్దుటద్వారా తల్లి, భావిపౌరులకు సరియైన విద్యనిచ్చే గురుమూర్తి అయింది.

ఒకవిధంగా ఇల్లో పాఠంచెప్పే పంతులు కన్నా, పిల్లల అభిరుచులు, విజ్ఞానాసక్తుల తీర్చిదిద్దుటలో మాతృమూర్తియగు స్త్రీకే ప్రముఖపాత్ర. అలాంటి స్త్రీల విజ్ఞాన వికాసాభివృద్ధుల విషయం సమాజమునకు ప్రధాన బాధ్యతైంది. కావున ప్రభుత్వం స్త్రీవిద్య విషయం ప్రత్యేక శ్రద్ధవహించి, స్త్రీవిద్యా సర్వతోముఖాభివృద్ధికి నియమిత పథకంద్వారా పూనుకోవాల. అలా జరగనప్పుడు ఆర్థిక అసమానత్వంతోకే, విజ్ఞాన అసమానత్వంగూడ, జిల్లా జిల్లాలమధ్య విషమరూపందాల్చి, సర్దుబాటుకు అందుబాటులోలేని కొత్త చిక్కులు వచ్చిపడతాయి.

కావున విద్యావిషయక అభివృద్ధి సమస్య పట్ల, తాత్కాలిక దృష్టితోగాక, బహుకాలోచితమగు దూరదృష్టితో, ప్రభుత్వం పూనుకోవాల. లేకుంటే యీనాడు చేసిన పొరపాట్లకు, ముందు ముందు అనుభవించవలసియుంటుంది.

విద్యాభివృద్ధికి, బడ్జెట్టులోట్లకు సంబంధం లేకుండా, దూరాలోచనతో, స్థానిక సంస్థలు, విద్యావిషయకంగా శ్రద్ధాసక్తులుగల సంస్థలవారితోనూకలసి, ప్రాథమిక విద్యమొదలు, కడవరకు అధ్యంతము విషయప్రాధాన్యత ప్రాతిపదికగల జాతీయ విద్యావిధానాన్ని రూపొందించాల ప్రభుత్వం.

బ్రిటన్‌లో ఓటు అర్హతగలవారిసంఖ్య పెరిగి, ప్రజాపాతినిధ్యం విస్తృతమైనప్పట్లా, విద్యావిధానంలో మార్పు ద్యోతకమవుతుండేది.

వయోజన వోటింగ్ అవతరణతో, ఓటర్ల బాధ్యతలు పెరిగినాయి. ఓటర్లయిన వయోజనులకేగాక, ఓటర్లుకానున్న బాలబాలికలకుగూడ పౌరధర్మములను, విధులను వ్యక్తపరచేవిద్యయేగాక, ప్రాథమిక విద్యగూడ నిర్బంధంగా నేర్పింపవలసియుంటుంది.

ఏకే విద్య స్త్రీ పురుషులకు ఒకటే తీరున ఉండాలా? ఒకే పాఠశాలలో వారికి చదువు చెప్పవచ్చునా? అను ప్రశ్నలు ఉదయిస్తాయి.

స్త్రీ, పురుషుల అభిరుచి ఆసక్తులు వేరు వేరని, కావున వారికి వేర్వేరు విద్యాలయాలు ఉండటం సముచితమని అనేక పాశ్చాత్య దేశాలఅనుభవం చెప్తూవుంది. మనంకొత్తగా పుట్టుకొచ్చిన వింతమనుషులంగాము. ముఖ్యముగా మనదేశ ఆచార పద్ధతులు స్త్రీలకు ప్రత్యేక విద్యావశ్యకతనే సూచించింది. డొమెస్టిక్ సైన్సు (గృహశాస్త్రము) ప్రాధాన్యంగా,


జస్టిస్, శ్రీ చంద్రారెడ్డి

## గాలి, నీరువలె ప్రతి మానవునకు విద్య అవసరం

ఉన్నతవిద్యాభ్యాసమునకు తగిన పాఠ్యగ్రంథములు తయారుచేసి మహిళావిద్యాలయాలలో,

—కొరవ 9 వ పేజీలో

### శుభసందేశాశీస్సులు

✻

నిరంజనానందస్వామి (రమణాశ్రమం) ప్యారీలాల్ అఖిలభారతమహిళాసంఘ అధ్యక్షురాలు శ్రీ హన్సామెహతా, కార్యదర్శిని శ్రీ పెద్దాడ కామేశ్వరమ్మ, శ్రీమతి భారతీదేవి రంగా డా - ముత్తు లక్ష్మీరెడ్డి, కనుపర్తి వరలక్ష్మమ్మ, ఆదుర్తి భాస్కరమ్మగారలు.

భారతపార్లమెంటు స్పీకరు శ్రీ మవలాంకర్, కేంద్రమంత్రులు రాజకుమారి అమృతకౌరు, మౌలానా అబుల్‌కలాం అజాద్, శ్రీ తిరుమలరావుగారలు

ఆంధ్రవిశ్వవిద్యాలయోపాధ్యక్షులు శ్రీ వి. యస్. కృష్ణ, విద్యావేత్తలు శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్య, మద్రాస్ విద్యాశాఖాడైరెక్టరు శ్రీ సదాశివరెడ్డి, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, జి. జాషువా, రాయప్రోలు సుబ్బారావు, చెరుకువాడ వెంకట నరసింహము, వేదులపల్లి వెంకటశాస్త్రి, కాటూరి వెంకటేశ్వరరావు, మోటూరి సత్యనారాయణ, దుర్భా రామమూర్తి, శివశంకరస్వామి, ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగారలు

బీహారు గవర్నరు శ్రీ యం. యస్. ఆణే బొంబాయి గవర్నరు శ్రీ మహారాజసింగ్ గారలు,

జస్టిస్ పి. రాజమన్నారుగారు,

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి. యస్. కుమారస్వామిరాజా, శ్రీ కల్లూరు చంద్రమౌళి, బొంబాయి ముఖ్యమంత్రి బి. జి. ఖేర్, మైసూరు ముఖ్యమంత్రి కె. సి. రెడ్డి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి బి. సి. రాయ్ గారలు,

మాజీమంత్రి శ్రీ ఆవినాశిలింగంచెట్టియార్, ప్రకాశం నరసింహారావు, చిత్తూరి నాగయ్య గారలు,


దిగుమర్తి రామస్వామి టి.వి. రాఘవరెడ్డి దంపతులు, పూర్వ విద్యార్థినులు తల్లిదండ్రులు, విద్యాలయోత్సవములకు తమ శుభసందేశాశీస్సులనుపంపారు.


## కృషీవలుని మిత్రము - ఫెర్గూసన్

ఫెర్గూసన్ ట్రాక్టరు — 24 హార్సు పవర్

పలు విధములగు ఉపకరణాలతో

మీ పొలములో యెట్టి పనినైన చేస్తుంది.




ఫెర్గూసన్ ట్రాక్టర్ల విజయానికి ముఖ్య కారణాలు:-

(1) భూమిలోనికి చొచ్చుకొనిపోవును.
(2) బాగా లాగును.
(3) దాగియుండు వస్తువునుండి రక్షణ.
(4) హైడ్రాలిక్ మెకానిజము వలని స్థిరత్వము
(5) యంత్రమును నడుపుచూనే అన్నియు అదుపులో పెట్టుకొనవచ్చు.
(6) ఉచితార్థ శిక్షణ.
(7) ఆరునెలలకాలము సేవ.
(8) స్పేరుపార్టులు అన్నీ చిక్కుతాయి.
(9) త్వరితమయిన డెలివరీ.

★ ★ ★ ★

వెల రూ 7,100/- లు

సేల్సు — లోకల్ టాక్సులు ప్రత్యేకము.

మద్రాసులో డెలివరీ చేయబడును.

KAMANI ENGINEERING CORPORATION LTD., BALLARD ESTATE, BOMBAY.

కమానీ ఇంజనీరింగు కార్పొరేషన్ లిమిటెడ్,

పారిస్‌మార్నర్ —2, కోన్స్టెట్రీటు — బ్రాంచ్ — మద్రాసు —2.

# చిత్రజగత్

## కృష్ణన్ హాస్య ఆహ్వాన అంతర్యం!

తమిళ హాస్యనటుడు యన్. యస్. కృష్ణన్ ఆయన సతి మధురం, ప్రేక్షకాహ్వానం వీరిద్దరు చేశారు. ఆటేదు కృష్ణన్ హాస్యధారాల క్షేమాలన్న ట్రూ మనసు ఆటంకాలు పోదావే! అని అకేసాడట ఈ మాటను మన కమ్యూనిస్టు మిత్రులు విన్నారేమో. కృష్ణన్ శాంతికాముడు అనే సంకేతాన్ని రహస్యమ అందకేశారట. దాని పర్యవసానమే యీ ఆహ్వాన ప్రతిపాదమని అభిజ్ఞుల వ్రాత.

### మరదలు పెళ్లి

ముక్కామలవారి 'మరదలుపెళ్లి'కి ఏర్పాట్లు చకచకా సాగిపోతున్నాయి. జ్యోతి అరియం. కె. యం. కెలసిన కన్యాశ ఫూటింగ్ కరకెరంగా జరగదతేగాక, అక్క జానకితో, చెల్లెలు కృష్ణకూడా కలసి పనిచేస్తున్నదట పెళ్లి కార్యాలు పూర్తికాగానే మనకాహ్వానాలొస్తాయిగా!

\+ + +

### "దాసి" రాజ్యం

"సంసారం" లో అనుభవంగడించిన రంగనాథదాస్, "దాసి" చిత్రనిర్మాణానికి పూనుకున్నాడట. ఇది తెలుగు, తమిళముల్లో తయారవుతుంది. పాటల రికార్డింగ్ అయింది. సంగీతం సుబ్బరామన్ నిర్వహిస్తున్నాడు. 'రాజ్యం' పేరుతో జరుగుతున్న యీ చిత్రనిర్మాణంలో రాజ్యం అన్నివిధాల పాల్గొంటున్నది.

\+ + +

### సి యస్. ఆర్. రిక్షా

మన హాస్యనటుడు సి. యస్. ఆర్. దర్శకత్వంలో "రిక్షావాలా" ఆంధ్రప్రజలను సందర్శించబోతున్నాడు. సాంగ్స్ రికార్డింగ్ అయిందట. అశ్వత్థామ సంగీతం శివరావుకదె దెబ్బతీనకుండా, దర్శకుడుగాకూడా ఆంజనేయులుగారు మంచి పేరుప్రతిష్టలార్జించుకోగాకయని మా ఆకాంక్ష. అయినా ఎప్పుడూ టాకీసులలో విహారంచేసే యీ సినిమాజీవులకు, "రిక్షావాలా" దృష్టికిరావడం విడ్డూరంగా లేదూ!



యావదాంధ్రలో విజయయాత్ర సాగిస్తున్న 'జీవితనౌక' లో ఒక సన్నివేశం.

\+ + +

### చిన్నకోడలు

బలరామయ్యగారి "చిన్నకోడలు" యింకా స్టూడియో దర్శనంచేసుకోలేదు కాని, నాలుగు పాటలుమాత్రం రికార్డుచేసిందట మా 'బాలరాజు' బలరామయ్య భాగ్యరేఖను తీర్చిదిద్దుతుకల్లీ!

\+ + +

### నాగేశ్వరరావు ప్రొడక్షన్సు

ఇది యింకా గర్భంలోవున్న వార్త. అతిగహాస్యం ఎప్పుడూ దాగదుకాబట్టి ముందుగా మీచెవిని వేస్తున్నాం. తెలుగుసినిమారంగంలో ఏకైక యువకనటుడుగా పేరుప్రఖ్యాతిగాక, పుష్కలంగా ధనాన్ని ఆర్జించిన నాగేశ్వరరావు 'అశ్వినీ వదలి, కొత్తగా స్వంత నిర్మాణసంస్థను ప్రారంభించబోతున్నాడట అభ్యుదయోస్తు!

\+ + +

### శుభోదయాఫిలిమ్స్

ఇరాక కొత్తసంస్థ. హైదరాబాదీయులు వెంకటేశ్వరరావు, జానకి రామారావుగారలు దీనికి యాజమాన్యం వహిస్తున్నారు. తొలిచిత్రం పేరు నిర్ణయంకాలేదుగాని జానకి, గౌరీనాథశాస్త్రి, రేలంగి (పూర్వాశ్రమంలో కమలకుమారి) ఆదిగాగల తారాగణాన్ని బుక్ చేయడమేగాక, రేలంగిలో పాటలు రికార్డింగు కూడా జరిగింది. ఈ చిత్రానికి దర్శకుడు హెచ్. వి. బాబు. కవి ఆత్రేయ. ఈచిత్రం ద్వారా ప్రేక్షకులమెప్పుడు పొందబడదాదట.

---

### నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

**E P. 317 of 51 N. O.S. 803 of 41**

నలబోలు రమణయ్య ... —వాది.
(3) చిట్టమూరు వెంకటరమణారెడ్డి—ప్రతివాది

యీ నెంబరులో 3-వ ప్రతివాదియగు చిట్టమూరు వెంకటరమణారెడ్డి తా॥ రాపూరు తా॥ మనుభ్రూరుగ్రామంలోని నెం 142 వ పట్టా దాఖలా మాగాణి సర్వే నెం 372 వ యం 2-65 టు శిస్తు రు 12-9-0 లు గల భూములను పై నెంబరు డిక్రీకొరకుగాను 22-10-51 తేదిన నెల్లూరు జిల్లాకోర్టువద్ద పగలు 12 గం॥లు మొదలు సా॥ 5 గం॥ల వరకు వేలము వేయబడును.

—సర్కారుపాట రు 3000/- లు.
—యం .వి. సుబ్బారావు-వాదిఅడ్వకేటు.

### ది గ్రోయర్స్ ఎక్స్‌పోర్టింగ్ అండ్ ట్రేడింగ్ అసోసియేషన్, లిమిటెడ్.

హెడ్ఆఫీస్:—
తడ,
తడపోష్టు—నెల్లూరుజిల్లా.

★

సబ్ఆఫీస్:—
నెం 67 రు, అణ్ణాపిళ్లెవీధి,
[పెదగుంట సమీపం]
మద్రాసు-1.

మహాశయులారా?


❋

రైతులు, వ్యవసాయదారులు చాలామంది షేరు 1-కి రు 100/- ల వంతున 5,00,000/- లు అయిదులక్షల పెట్టుబడితో 1913-వ సం॥రపు ఇండియన్ కంపెనీల చట్టప్రకారం పై పేరుతో "వ్యవసాయదారుల ఎగుమతి వ్యాపారసంఘము"ను 22-1-51 తేది తడలో స్థాపించి నెల్లూరు అసిస్టెంటు రిజిస్ట్రార్ ఆఫ్ జాయింటుస్టాక్ కంపెనీస్ వారివద్దనుండి వ్యాపార ప్రారంభసర్టిఫికేటును పొందబడి తే 14-7-1951 దివ మద్రాసులో సబ్ఆఫీసును స్థాపించి వ్యాపారమును ప్రారంభించబడియున్నది. ఈ కంపెనీ ఉద్దేశములను, ఈ సంఘము రైతులకు, వ్యవసాయదారులకు, సామాన్యప్రజలకు, ప్రభుత్వమునకు, దేశమునకు యెట్లు సహాకరించునదిన్ని సవివరంగా 16-3-51 తేదిగల 'ఆంధ్రప్రభ'లో ప్రచురింపబడియున్నది. గాన దయతో శ్రమకోర్చి సదరు ప్రకటనను చూడగలరని ఆశించుచున్నాము. ఈ సంఘం రైతులు, పండ్రోలుచేని ఆహారవస్తువులను క్రయ-విక్రయ కమీషన్ వ్యాపారములుచేయుట, కొన్ని పరిస్థితులలో కొన్ని పద్ధతులతో షేరు హోల్డర్లకు (అప్పులున్ను, అడ్వాన్సులున్ను) వస్తురూపముగాగాని లేక రొక్కరూపంగాగాని యిచ్చుటకును - వసూలుచేయుటకును ఉద్దేశించబడియున్నది. కావున రైతులు, వ్యవసాయదారులు ఈ సంఘంలో సభ్యులుగాచేరి వారివారి ఉత్పత్తి సరకులను ఈ సంఘముయొక్క అప్పటప్పటు స్థాపించు అనుబంధఆఫీసులద్వారా సక్రమమైనట్టి మంచిధరలకు విక్రయించుకొని అందువల్ల రాబడు కమీషన్ వగైరా లాభములను పొందవలసినదిగానున్ను. (2) పై వస్తువులను కొని కొన్ని చిల్లరవర్తకము చేయువారుకూడా ఈ సంఘములో సభ్యులుగాచేరి ఈ సంఘంద్వారా సరకులు తెప్పించుకొని సక్రమమైన మంచిధరలకు విక్రయించుకొని లాభములను పొందవలసినదిగా ప్రార్థించుచున్నాము. పై విధముగా వ్యాపారముచేసి రాబడు ప్రతిసంవత్సరముయొక్క ఫలితములను ప్రతిసంవత్సరాంతమునకు లెక్కలను ప్రభుత్వానుమతిపొందిన అనుభవజ్ఞులగు ఆడిటరులద్వారా లెక్కలను సరిచూడబడి డైరక్టర్లచే ఆమోదింపబడి సర్వసభ్యసమావేశంలో బహిరంగ పరచబడి లాభములను పంపకము చేయుచుండబడును. కావున సోదరమహాశయులు యింందుచేసి ఈ కంపెనీషేర్లనుపొంది రైతులు వారివారి ఉత్పత్తిసరకులను కమీషన్ విక్రయమునకు పంపుచూ సరకులు కావలసినవారు చిల్లరవర్తకులు యీ సంఘములో కొనుగోలుచేసుకొనుచూ యీ సంఘముద్వారా కలుగు అన్నివిధములైన కమీషన్‌వగైరా లాభములను పొందుచూ సంఘమునకు సహాయపడవలసినదిగా మిక్కిలి ప్రార్థించుచున్నాము.

☞ సరుకులను మద్రాసుకు ఎగుమతిచేయువారు సరకులరవాణా నకలు నొకదానిని హెడ్డాఫీసునకుగూడా పంపప్రార్థన.

—పురంధర అండు కో.,
మేనేజింగ్ యేజెంట్సు.

14-9-51.



# జమీన్ రైతు

23—9—1951 :: శుక్రవారము

శ్రీ ఖర, భాద్రపద బహుళ త్రయోదశి


## జమీన్లలో ధాన్యపుశిస్తు తగ్గింపు

1947 శిస్తు తగ్గింపుచట్టంలో ధాన్యపుశిస్తులు చెల్లించే రైతులకు చాలఅన్యాయంజరిగింది. రొఖశిస్తులను అజమాయిషీ రైత్వారీరేట్లకు తగ్గించి నట్లే, ధాన్యపుశిస్తులనుగూడా, ఆ దామాషా ప్రకారం తగ్గించమన్నారేగాని ధాన్యపు శిస్తులను రొఖశిస్తులుగా మార్చలేదు. దానివల్ల చాలచోట్ల విపరీతమైన పరిస్థితులేర్పడినవి.

ఇదివరకు ధాన్యంధరలు తక్కువగావున్నప్పుడే రొఖశిస్తుకు మార్చిన విపరీతమైన తేడా ఏర్పడుతున్నప్పుడు యిప్పుడు ధాన్యం ధరలు చాల హెచ్చిన పరిస్థితుల్లో యీ ధాన్యపు శిస్తు రొఖంగా చెల్లించవలసినపుడు భరించరానంతగా ఏర్పడినవి. చిత్తూరు నెల్లూరు మున్నగు జిల్లాలలో యీ ధాన్యపు శిస్తుల బాధ ఎక్కువగావున్నది. దానికితోడు అయిదారు సంవత్సరాలుగా యీ ప్రాంతాలు వర్షాలులేక పూర్తి క్షామం ఏర్పడినది. ఒక్కొక్క సంవత్సరం ధాన్యపుశిస్తే భరించలేనపుడు, అయిదారు క్షామ సంవత్సరాల ధాన్యపుశిస్తులుగూడా చెల్లించవలసి వస్తే, ఆయా రైతులున్న భూమంతా విక్రయించినా శిస్తుకే చాలని పరిస్థితులేర్పడినవి. ప్రభుత్వానికి ఎన్నో రాయబారాలు, అర్జీలు, విజ్ఞప్తులూ నడచినవి. చివరకు యీనాటికి సంతోషవార్త వినవచ్చినది.

ధాన్యపుశిస్తులను అజమాయిషీ రొఖ శిస్తులకు మార్చుటకు అవకాశమిస్తూ, 1947 సంవత్సరం శిస్తుతగ్గింపు చట్టపు సవరణబిల్లు ప్రభుత్వము శాసనసభలో ప్రవేశ పెట్టనుద్దేశిస్తూ ప్రకటింపబడినది. ఆ సవరణ స్వరూపమిది:—

ఆయాజిల్లాలలో అదేరకపు రైత్వారీ హెచ్చురేటుకు మించకుండా రొఖరేటుకుమార్చుట, అది 1357 ఫసలీనుండి అములుకువచ్చు

# కాంగ్రెస్ ప్రమాణపత్రంపై సంతకం పెడితే రామచంద్రారెడ్డిగారికి పార్లమెంటు సీటు?

జస్టిస్‌పార్టీ సానుభూతిపరుల సర్వసభ్య సమావేశం 22 తేదీ సాయంకాలం సుందర

ట్లుం ఏర్పాటుచేయుట, ఇదివరకే హెచ్చుగా చెల్లించివున్నచో దాన్ని ముజరాయిచ్చుట—యివి ముఖ్యసవరణలు.

ఇంతవరకు బాగానేవున్నది. కాని కొద్దిపాటి లోపాలున్నవి. వాటిని యీ క్రిందివిధంగా సవరించవలసి వుంటుంది.

(1) 1357 ఫసలీనుండిగాక ఇప్పటికి ఏ ఫసలీనుండి బాకీ నిల్వలోవున్నను, అది కోర్టుడిక్రీలు వగైరా ఏరూపములోవున్నాగూడా అన్వయింపచేయుట

(2) శిస్తు తగ్గుదలచట్టం అములుకువచ్చిన తర్వాత క్షామము ఏర్పడిన సంవత్సరాలలో శిస్తుపూర్తిగా రద్దుచేయుట

(3) అన్ని ఇనాం గ్రామాలకుగూడా దీన్ని అన్వయింపచేయుట.

అంతవరకైనా అన్వయింపచేయుడం చాలఅవసరముగా వుంటుంది. ఈనాటికైనా ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నందుకు ఈ ప్రభుత్వాన్ని, ఇందులో వెనుకవుండికూడా శ్రీ కళా వెంకటారావుగారుచేసిన కృషినికూడా అభినందిస్తున్నాము.

1936 నాటి ఇనాములనుగూర్చి త్వరలోనే చేయబిల్లు తెస్తామని నాటి రివిన్యూ మంత్రి శ్రీ వెంకటారావుగారు చేసిన వాగ్దానాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వహయాంలోనే నెరవేర్చుట, రెండు సంవత్సరముల బకాయి చెల్లిస్తేనే తక్కిన బకాయీలు రద్దుఅవుతవి అనిన రద్దుచట్టములోని క్లాజులను మార్చుటయివి వెంటనే జరుగవలసివున్నది.

## ఎలక్షన్ సన్నాహాలు

★

పరిశీలకుడు

రామిరెడ్డిగారి బంగళాలో జరిగిందట. అన్నివిషయాలూ సమగ్రంగా చర్చించుకొని, కాంగ్రెసు అభ్యర్థి ఎవరైనాసరే, దక్షిణ పార్లమెంటు స్థానానికే నెల్లూరు శాసనసభ్యత్వానికి పోటీ చేసితీరవలసిందేనని నిశ్చయించుకున్నారట. నెల్లూరుకు పొన్నలూరు వీరరాఘవరెడ్డి, పార్లమెంటుకు రామచంద్రారెడ్డిగారలు పోటీ చేస్తారట ఈ సమావేశంలో సుందరరామిరెడ్డి మాత్రం మౌనంవహించాడని తెలుస్తున్నది. తిరిగా సమావేశం 7 తేదీకి వాయిదావేసుకున్నారట, 5 తేదీ కాంగ్రెసు అభ్యర్థులపేర్లు ప్రకటించబడుతాయి కాబట్టి, దానినిబట్టి తక్కినవారిని నిర్ణయించుకొనుటకుగా సమావేశం 7 తేదీకి వేసుకున్నట్లు తెలుస్తున్నది.

పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారు కాంగ్రెసుకు రాజీనామాయిచ్చారు.

ఏ. సి. సుబ్బారెడ్డి, బంగళూరు కోదండరామిరెడ్డి ప్రభృతులు మొన్న మద్రాసువెళ్లి గోపాలరెడ్డిగారితో, జిల్లా అభ్యర్థుల నిర్ణయంలో సాధకబాధకాలన్నిటిని సమగ్రంగా చర్చించారట. ఈలోపు పరిణామాలనుచూచి 30 తేదీగాని 1 తేదీ గాని తిరిగా కలుసుకొనుటకు నిర్ణయించుకున్నారట,

నెల్లూరు పార్లమెంటు సీటుకు ఏ. సి. యాకేక బంగళూరు ఆశిస్తున్నారు. ఏ. సి. పార్లమెంటుకువుంటే, బంగళూరు శాసనసభకు పోటీ చేస్తారు. ఏమైనా యీ విషయంలో ఒక నిర్ణయమంటూ జరిగినట్టులేదు. నెల్లూరుకు దక్షిణపు నియోజకవర్గ అభ్యర్థుల నిర్ణయాలుగూడా నెల్లూరుపై ఆధారపడివుంటవి. అందువల్లనే వాటి విషయం ప్రస్తావించడం అనవసరం.

—కొరత 8 వ పేజీలో

# కృష్ణరాజకీయక్షేత్ర జాతకులు

కృష్ణకుగోదావరినుండి రెండు, గుంటూరునుండి ఒకటి - మొత్తం బయటనుంచి మూడు అసెంబ్లీ నియోజకవర్గాలనుకూడ కలుపుకొని కృష్ణాజిల్లాకు బందరు, గుడివాడ, బెజవాడ, నియోజకవర్గాలని మూడు పార్లమెంటు స్థానాలున్నాయి.

విజయవాడ సీటుకు సిటింగ్ మెంబర్ అప్పికట్ల జోసఫ్, వెనుకబడినజాతుల నాయకుడనంటూ కులాబందు నాగేశ్వరరావు, 'బాల' గారు,మహిళ శ్రీ రాజ్యం, విజయా ఇండస్ట్రీ

## కృష్ణ ఎలక్షన్ కబుర్లు

★

యల్ స్టేషన్ శ్రీ పి. డి. కె. టి. రామకోటయ్య, కళా, పట్టాభులప్రియతముడు డాక్టరుజంధ్యాల దక్షిణామూర్తిగారలు దరఖాస్తులుచేశారు.

గుడివాడ సీటుకు రాష్ట్రపాఠ్యపుస్తక దుగ్గిరాల బలరామకృష్ణయ్య, అన్న 'ది రియల్ కాంగ్రెస్' రాఘవచంద్రశాస్త్రి, పులిచింతల ప్రాజెక్టు మోటూరు సత్యనారాయణ, ప్రకాశం టెక్స్టయిల్ కంట్రోలు షేపు కె. యల్. నరసింహారావుగారలు దరఖాస్తుచేశారు. బందరు సీటుకు మాజీ యం. యల్. సి అద్దేపల్లి కాశీనాథుని పూర్ణమల్లికార్జునుడు, వల్లూరు సుబ్బారావు, మద్రాసు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ దామోదరరావుగారలు దరఖాస్తు చేశారు.

బందరులో కాశీనాథుని పూర్ణమల్లికార్జునుడుగారు ఇండిపెండెంటుక్యాండి. ఆయన నాకు కాంగ్రెసుపేరు. అన్ని వర్గాలవారూ సమానంగా యిస్తారు. అర్హుడు, యోగ్యుడుగూడ ఆ సీటు టిక్కెట్టు వారికివ్వవచ్చు.

బెజవాడ నామినేషన్లలో జోసఫ్ అభ్యర్థిత్వం ఖాయమైంది. కాని జరగబోయ్యేది యెవరికో ఎవరికి తెలుసు! వర్తకప్రముఖునకు యీ కాలంలో అక్కడ టిక్కెట్టు లభ్యంగాదు. ఏడికిటి వారికి ఇక్కడి నారిస్థాయినవ్వా పైవారు తీసేస్తారనేభయం, కాని ఆమేరకు ఆలోచనలోలేరు. మిగిలింది జంధ్యాల దక్షిణామూర్తి, కులాబంకుల నాగేశ్వరరావుగారలు. దక్షిణామూర్తిగారు వైద్యంచేయలుకోని, సంవత్సరంలో 6 మాసాలు ఢిల్లీలోవుంటే యిక్కడ ఆయన్ని నమ్ముకొనేకోట్లకుచేయుట్టగాని కావున వలసతిరావు, ఖాళీచేస్తే ఆమధ్యలో బాగావెట్టవచ్చునని సర్దుకుంటూరట. ఇక మిగిలింది కులా

—కొరత 8 వ పేజీలో.

## శ్రీ కస్తూరీదేవి విద్యాలయ నూతన భవనము



దీని ప్రవేశోత్సవం మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి ఆధ్వర్యమున, విద్యామంత్రి శ్రీ మాధవమీనన్ గారిచే తే 21—9—51 దీన జరిగెను.

# బ్రిటన్ తృణీకారభావం, రష్యా ద్రోహభావం - రెండింటిమధ్యాపడి పర్షియా పని పిడచకడుతోంది★

## విశదగిన విషయాలు



# పర్షియాను రష్యా చెంగుకు ముడివేయుట కై సోవియట్ శిష్యుల మర్డర్ కమిటీ

# మతోన్మాదులకు తోబుట్టువులైన హిందూమతోద్ధారకులు!

## లోకాభిరామాయణం

మండి జగన్నాధం

Kidwai

Kripalani

# హైదరాబాద్ వృత్తాంతం

★★ మా ప్రత్యేక విలేకరి ★★

# నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు

కలెక్టరు:- సి. ఎ. రామకృష్ణన్ గారు అక్టోబరు 8 తేది నెల్లూరు కలెక్టరుగా చార్జి తీసుకుంటారని, శ్రీ నాగప్పగారు 14 తేదిన రాయలసీమ అభివృద్ధిశాఖా కమీషనర్ పదవి నధిష్టారని వార్త.

◆ ◆ ◆

కాలమానం:- ఏట్లో నీళ్లులేవు. కలిగిరి చెరువు కాలి. నెల్లూరు-సర్వేపల్లి చెరువులు ఎండిపోయినవి. ఇంకా డెల్టాలో సాగుకావలసిన ప్రాంతం కొంతవున్నది. నాటినపైరు మిన్ను చూస్తున్నది - చివర కాంక్షతో -

ఉత్తరకార్తె 27 తేదిన తిట్టుతిని వెళ్లింది. హస్తకార్తె అనుగ్రహించిందాన్నట్లు నిన్నకొద్ది వర్షం ఆకాశం మేఘావృతంగా, ఆశాజనకంగా వుంది.

◆ ◆ ◆

రేషన్‌షాపు:- టవున్‌లో మూడురోజులు మాత్రమే రేషన్ యిస్తున్నారు. అదికూడా ఆసమయానికి కనిపెట్టుకొనివుండి తీసుకున్న వారికే దొరుకుతున్నది. తక్కినవారు వృత్తిలేకుండా [illegible] తిరిగిపోతున్నారు. దీనితో ప్రజలషాపు ఎక్కువైపోయింది. బయట బియ్యం సేరు 0.14.0 లు అమ్ముతున్నది. అధికారులు ఈవారం నరం తెల్లబియ్యము, మిగత పాలకులను నూర్చి తీసుకునివచ్చిపోసిన కేసరిబియ్యం ఇస్తున్నారు. జిల్లాలోవున్న ధాన్యాన్నిఅంతా ఇతరప్రాంతాలకు ఎగుమతిచేసి, అసలువుత్పత్తి స్థలంలో కరువులుగాల్పడం కేవలంఅన్యాయం.

ఈసంవత్సరం బ్లాక్‌మార్కెట్‌లో ధాన్యం విపరీతంగా పోతున్నది. దానిని అరికట్టే నాథుడు కనపడడంలేదు.

బయట పుష్కలంగా బియ్యం లభ్యపడుతుండడం, లారీలలో ఎక్కువగా ధాన్యం జిల్లా దాటిపోతుండడం వీటన్నిటినిబట్టి గ్రామాలలో ధాన్యం వున్నదనే మనమనుకోవలసి వుంటుంది. ధాన్యసేకరణవిషయంలో తీవ్రంగా జరిగితే ఇంత కరువేర్పడదేమో! ఎట్లయినా మామికలునేగాక, అధికంగాకూడా తీసుకపోయిన ప్రభుత్వం, మా అవసరాలకు యిప్పుడు ఎక్కడనుంచైనా తెచ్చి ఏర్పాటు చేయవలసి వుంటుంది. ఈ విషయం జిల్లా సప్లయి ఆఫీసరు, కలెక్టరుగారలు తగిన ప్రయత్నంచేసి యీ అశాంతిని, ఆందోళనను తగ్గించెదరుగాక!

ఇలాంటి ముఖ్యవిషయాల్లోకూడా టవున్ కాంగ్రెస్ సంస్థ చేతులు ముడుచుకొని కూర్చుంటే ఎట్లానండి?

◆ ◆ ◆

ధాన్యం పట్టుబడుట:- నూరూరుపేట తాలూకా అధికారులు చిత్తూరుజిల్లాకు పరారవుతుండిన 3 పుట్లా 5 తూముల ధాన్యాన్ని 20 తేది ఏకొల్లు ప్రాంతంలో పట్టుకొని వెంకటగిరి సబ్ మేజస్ట్రేటుకోర్టులో కేసుపెట్టిరి.

◆ ◆ ◆

ఎలక్ట్రిసిటీ:- ఈరోజు నెల్లూరు పవర్ అండ్ లైట్ కంపెనీని మద్రాసుప్రభుత్వం తరఫున నెల్లూరు థర్మల్ స్టేషన్ డివిజనల్ ఇంజనీరు, శ్రీ ఆర్. కృష్ణమూర్తిగారు స్వాధీనపరచుకొంటున్నారు. ఇకమీదట కరెంటు ఛార్జీలలో సర్ ఛార్జి వుండదని తెలుస్తున్నది వివరాలు వచ్చేవారం.

——

సవరణ:- ఈ సంచిక 14.వ పేజి 3.వ కాలంలోని రెవెన్యూ స్టేటు అబాలిషన్ ట్రిబ్యూనల్ చిత్తూరువారి ఎదుటనున్న A. S. 59 of 51 ప్రకటనలో అపీలు వాయిదా నెల్లూరు క్యాంపులో 17-10-51 తేది అని చదువుకోవలెను.

—మేనేజరు, జ. రై.

# బాలరాజు మహర్షిగారు

మహర్షిగారు నెల్లూరులో వేవున్నారు. సేకరించిన ఓషధులు ఐపోయినందున గత 20 తేది నుండి మందులివ్వడం మానివేసినారు. తక్కిన వివరములువచ్చేవారం.

◆ ◆ ◆

## ఓషధులు - వాటిప్రభావములు

### మూర్ఛ

దీన్ని రోగుల్కి అంటారు. ఆగాకరదుంప (కాయలు కాయనిది) చూర్ణం ½ తులందీనికి ఒకపూట మందు పంచిచమునుతో 21 దినములు వాడేది.

మరిన్ని - తోరంత ఆకు రసం 1½ తులం, పండిరక్తం ఒక తులం కలిపి ఒక మోతాదు యి_ అన్నిరకాల మూర్ఛలు పోతాయి.

హిస్టీరియా, మూర్ఛలకు సన్నిహిత సంబంధంవుంది. హిస్టీరియా స్త్రీలకు సామాన్యంగా లహిస్తూగాకపోయినా, కుసుమవ్యాధి (తెల్లకుసుమ) వున్నా, వరములబలహీనమువల్ల వస్తుంది. దీనికి తెల్లజిల్లేడుచెట్టుపై బొల్పరదీసి, దాన్ని తొక్కి రసందీసి, రసమంత ఆవుపాలు పోసివుడికిస్తే మీగడవలె తయారగును. దాన్ని బాగా యెండించి చూర్ణంచేసి, రెండు కద్దింజల ప్రమాణం చూర్ణాన్ని, అంత ప్రమాణంగల మిరియపు పొడితోచేర్చి దినానికి రెండు పర్యాయములు చొప్పున 21 దినములు వాడిన నెమ్మదించును.

(సశేషం)

## ఎలక్షన్ సన్నాహాలు

[5 వ పేజీ కొరవ]

నెల్లూరు శాసనసభాస్థానానికి పోట్లాడే శ్రీ కోడూరు బాలకోటారెడ్డిగారు ప్రజాపార్టీ తరఫున పోటీచేస్తారట. నిస్వార్థ ప్రజాసేవలో కాలం వెళ్లబుచ్చే మీకు యీ [illegible] రాజకీయరంగంలోను [illegible]!

◆ ◆ ◆

ఉత్తర పార్లమెంటు అభ్యర్థి విషయం యీ వారం చెప్పలేము. కో ఆపరేటివ్ మాత్రం దశరథరామిరెడ్డి గారంటారు.

◆ ◆ ◆

కావలి వెంకారెడ్డిగారి విషయంకూడా జోరుగా నిర్ణయించిగాని చెప్పలేము.

◆ ◆ ◆

కందుకూరులో ప్రెసిడెంటు బాపయ్య గారికి, కొండయ్యకు సామరస్యం కుదిర్చి. టిక్కెటు కొండయ్యకివ్వడం దూరదృష్టితో కూడిన చర్యకాగలదు. వెంకటరామానాయుడుగారు యీ విషయంలో విశాలభావంతో వ్యవహరించాలని మా విజ్ఞప్తి.

◆ ◆ ◆

కనిగిరివిషయం ధర్మసంకటంగా వేవుంది.

◆ ◆ ◆

దర్శి దరఖాస్తుచేసిన వారికిగాక, బి. ఏ., బి. యల్ [illegible] కోటిరెడ్డిగారికి విధి టిక్కెట్ యిస్తున్నారు. ఉద్యోగపర్వం (అంటే ప్రభుత్వోద్యోగం చేయడంతండి!) తప్పితే దీని గురించి ప్రత్యేకంగా చెప్పకోవటకు యిప్పుడేమీ లేదంటారు. కోటిరెడ్డి విద్యావంతుడు. మంచివాడని కూడా వినిపిస్తుంది. మహోదంర స్వతంత్రంగాపోటీచేస్తున్నారు. గురవయ్యనాయుడుగారు ప్రజాపార్టీ అభ్యర్థట.

◆ ◆ ◆

వింజమూరు:- బెజవాడ రామచంద్రారెడ్డిగారి విషయంలో, ఆయన కాంగ్రెస్ ప్రమాణపత్రంపై సంతకంపెట్టితే, పార్లమెంటు వుత్తరస్థానానికి టిక్కెటుయిచ్చుటకు ఏమి అభ్యంతరం లేదన్నారని, అందువల్ల ఆయనచే సంతకం పెట్టించుటకు తీవ్రప్రయత్నం చేస్తున్నారని, అయితే సఫలంగావచ్చునని, కొందరు విఫలమవవచ్చుని వివరణలు వున్నా. ఆయన సంతకంపెట్టి టిక్కెటు పుచ్చుకోకుంటే, సంఘావంగానిస్తున్న ఆయన అనుచరులు కాంగ్రెస్ అభ్యర్థిని బలపరచగలరని అంటారు.

తినబోతూ రుచి అడగడమెందుకులెండి, కేవలం జరుగబోవు పరిణామాలన్నింటినీ!

—— జైహింద్!!

## కృష్ణ ఎలక్షన్ కబుర్లు

[5 వ పేజీ కొరవ]

బందువవారు. మైనారిటీలవారికి పోటుచూపమన్న నెహ్రూ ఆదేశంకూడ అనుకూలంగా వుంది.

ఇది బ్రహ్మయ్యగారి రాజనీతిచాతుర్యం స్పష్టీకరించుకోమని నోటితో అనకుండా చెప్పటానికి సౌకర్యంగా నావుంటుంది. బలాబలందుల పరీక్షణ. కాబట్టి యిక్కడ దలాబందులను చేసి, అక్కడ గుడివాడలో రాధవాస్త్రముకు సున్నా పెట్టి, కే.యల్.ను కాదని, పోటూరిని పోటుకోవచ్చు.

అదీయిదీగారు చిట్టికి పోటీచ్చినట్లుంటుంది కాంగ్రెసు బెజవాడనుండి ఢిల్లీకి త్రోసి, దలాబందులకు మంగళగిరి అసెంబ్లీసీటిచ్చి, బెజవాడ అసెంబ్లీని చిట్టికియివ్వాలని కొందరివాదం.

ఏమైనా బ్రహ్మయ్యగారి రాజకీయతమ్ముడు దుగ్గిరాలసమాధి [illegible] పాపం! ముందటినుంచి మునెక్షన్లలో [illegible] కాని యీ సారి [illegible] బ్రహ్మయ్యగారి [illegible].

(గాసిన [illegible] వచ్చేవారం [illegible]. నం. జ. రై.)


విశాలాంధ్రలోని ముఖ్య కేంద్రములలో నేడే విడుదల!!

శ్రీ జ్ఞానాంబికా వారి

★ మంత్రదండం ★

"ప్రతిభా రిలీజ్"

జయమ్మ - శ్రీరంజని - సి. హేమలత - కృష్ణకుమారి - బాలసరస్వతి
నాగేశ్వరరావు - సి. యస్. ఆర్ - శివరావు - రామ్మూర్తి - లింగమూర్తి

నిర్మాత: శ్రీ సి. కె. సి. చెట్టి. స్టూడియో: వాహిని. దర్శకుడు: కె. యస్. రామచంద్రరావు.

6-10-51 నెల్లూరులో

డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర:- ప్రతిభాపిక్చర్స్ డిస్ట్రిబ్యూటర్స్-విజయవాడ. నైజాం:- శ్రీ [illegible] పిక్చర్స్-సికిందరాబాద్
సీడెడ్:- శ్రీ సాయినాథ్ టాకీడిస్ట్రిబ్యూటర్స్—గుంతకల్. మైసూరు:- మురళీపిక్చర్స్—బెంగుళూరు.

వివరములకు:- ప్రతిభాపిక్చర్స్ డిస్ట్రిబ్యూటర్సు - విజయవాడ.

# ★ కృష్ణాతరంగాలు ★

## ఇంజనీరు బదిలీ

ప్రజాపార్టీ ఛైర్మన్ చలపతిరావు గారు చెక్కేపనులు కుంటుపడకుండా నిర్వహిస్తూ మంచివాడనిపించుకున్న మ్యునిసిపల్ యింజనీరు బంగారావు గుంటూరు బదిలీచేశారు! చెయిర్మన్ కడిదేయి వీగిందని కాంగ్రెస్‌వారి బదిలీకి సంతోషిస్తున్నారు! పనులు నిలబడిపోతే చలపతిరావుకేమి? కష్టపడేది పౌరులేనని మరచిపోయారీ కాన్సిలర్లు!

ఈ ట్రాన్సుఫర్ పాశుపతు కమీషనర్ రీటే రహమాన్, లోకల్ బోర్డు ఇనస్పెక్టరు వెంకటాద్రిగారలే గాక, కవిశెట్టి చంద్రెట్టిగారి కారాకిలాడతనానిసాధించాదట!

\+ + +

## రోడ్ల రాజకీయకళ

గణ్ణూర్ పేట లో "ప్రకాశం రోడ్డు" కు కాంక్రీటు వేయటానికి మంత్రిగారి అనుమతి రాలేదట! వస్తూన్న సిమెంటు రోడ్డు వెనక్కుపోవటానికి ఆ పేరే కారణమని ప్రజలు తెలుసుకోవటం ప్రతివర్ణము సకరం కాలేకపోతుంది? తిరిగే రోడ్ల విషయంలోనూ రాజకీయ కక్షలేనా?

\+ + +

## మార్కెట్టు దావా

ఎట్టాకయితేనేం? మార్కెట్టు దావా తీర్పు అయిపోయింది! జడ్జిమెంటులో ఛెయిర్మన్ పార్టీపై విసిరిన రిమార్కులకు, పార్టీ రాగద్వేషాలకు సంబంధం వుందంటారు సందరులయ్యా!

న్యాయశాఖ అలా అన్యాయానికి దిగుతుందనైనా ఊహించగలమా?

\+ + +

## క్రొత్త కంట్రాక్టులు

జైహింద్ సినిమాహాలును డిస్ట్రిబ్యూటర్లు పూర్ణా పిక్చర్సు అద్దెకు తీసుకున్నారని, యిప్పటి యజమానులతో వాటా అని అంటున్నారు.

దుర్గాకళామందిరం ఏజాడో కాజ వెంకటాద్రియ్య, ఫేమస్ ఫిలిమ్సువారు 5 సంవత్సరాల అద్దెకుతీసుకున్నారు.

ఈ విధంగా తీసుకోవడంచేత డిస్ట్రిబ్యూటర్లు తమ సినిమాలను అన్నిటిని తమ హాలులోనే ఆడించి లాభాలు హెచ్చుచేసుకోటంకే మార్గం హాలు ఓనర్లకు 'సమ్మ' కాడ తగ్గింది

\+ + +

## ఆంధ్రజ్యోతి మూతిబిగింపు

వాయీ బాప్తిస్మ సభజరిగింది. అందులో అధ్యక్షుడుగా తన అభ్యర్థి ఎన్నికోబడకపోవడంచేత అలిగి, సర్దార్ ఆంధ్రజ్యోతి మూతిబిగించడం యేమంతబాగాలేదు.

—

# ఏలం ప్రకటన

నెల్లూరు జిల్లాబోర్డువారు కోర్టు ఏలములో కొనుగోలుచేసిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా భూములు నెల్లూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటువారివల్లగాని లేక వారివల్ల అధికారముపొందిన వారివల్లగాని తే 8–10–1951 న్ని పాయంత్రము 4 గంటలకు విందూరు గ్రామములో కోరు ఎలిమెంటరీ పాఠశాలవద్ద బహిరంగముగా ఏలము వేయబడును. పాటలో పాల్గొన దలచినవారు యితర వివరములు నెల్లూరు జిల్లాబోర్డు ఆఫీసునుండి పొందవచ్చును.

## షెడ్యూలు

| గ్రామము | | పట్టా నెంబరు | సర్వే నెంబరు | భూమియొక్క వివరము | | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|
| | | | | | | ఎ. సెంట్లు |
| విందూరు | … | 271 | 295 | మెట్ట | … | 1—98 |
| ,, | … | ,, | 239 | ,, | … | 2—89 |
| ,, | … | ,, | 340 | ,, | … | 0—94½ |
| ,, | … | ,, | 342 | ,, | … | 4—88½ |
| | | | | మొత్తం | … | 10—65 |

17-9-51.

(Sd.) N. CHENCHURAMA NAIDU,
*President, District Board, Nellore.*





ఆధునిక పద్ధతుల ప్రకారం నేర్పయిన పనివారలచేత తయారు చేయబడిన అన్ని రకముల ఆభరణములు.

దొరుకుచోటు:
J. G. & Co.,
NELLORE.


# ★ పల్లెటూళ్ళు ★

కొరవ

## సదాశివప్రాజెక్టు యింకా యెప్పుడు?

అనేక పుష్కరాలుగా వానుతూన్న సదాశివప్రాజెక్టు (కాళహస్తి తాలూకా) యింకా యెప్పుడో యేమో? యెవ్వరికీ అర్థంగాకుండా వుండి ప్రిథుర్యంపోతోంది. యెన్నిమార్లు ఆ దీని త్వరలో చూస్తాం అంటారు! ఎప్పటికప్పుడే 'త్వరలో' అంటుంటారు అధికారులు. గత మాసంలో కాళహస్తి ప్రతినిధులు ఇరిగేషన్ మంత్రిగారివద్దకు డెప్యుటేషన్ వెళ్ళినపుడు మా యిశేపాటం! పరిశీలనకు ఛీఫ్ యింజనీరుగారును త్వరలో పంపుతామని తెలిపినారు.

5 వేల యకరాల భూమిని మాగాణిచేసే యీ ప్రాజెక్టు నిర్మాణం యీ ప్రాంతాలకరవు నివారణకు అత్యవసరమని రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గంగూడ 1950 ఏప్రియల్ లోనే తీర్మానించింది గూడ.

*** *** ***

## దొండ్లేరు ప్రాజెక్టు

నెల్లూరు జిల్లాలోని వెనుకబడిన తాలూకాలలో వెనుకబడిన తాలూకాయగు పొదిలిలో, ప్రజలు చెప్పరాని దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. పంటలులేక, బ్రతుకోటానికి తాలి పనులులేక, బస్తీలలో రిక్షాలు లాగేవారుగను, పెద్ద పట్టణాలలో పాకీపనివారుగను యీ ప్రాంతపు బీదజనం తరలి పోతున్నారు ప్రాప్తమాలిక్కై.

ఈ తాలూకాలో, ఒక ప్రాంతముపైన పర్యవేక్షణం చేయుటకు తగ నాకేమండి ప్రభుత్వానికి కోరిక ఆసక్తే వుంటే.

'దొండ్లేరు వాగు' నీరంతా వృథాగా పోతున్నదిపుడు. అట్లుగాక, జువ్వలేరుకు యెగువన, నూదనగుంట సమీపంలో యీ దొండ్లేరుకు ఒక మైలు పొడవు కట్ట పోయించితే, యేడెనిమిది యూళ్ల చివరవిల్లి క్షేత్రాలు పంటలతో విరాజిల్ల గలవు.

దొండ్లేరుకు యిలా కట్టపోసి, లక్ష రూపాయల వ్యయంతో, దగ్గరనే వాగు ముంపుతో నిండిపోయే భూమిలో ఒక చెరువు కట్టించితే, ఆ చెరువు క్రింద జువ్వలేరులో 500 యకరాలు, మల్లవరం 300 య., కొత్తపల్లె 200 య, అన్నావరం 100 య. ఒక ప్రక్కనున్న, రెండో ప్రక్క కాల్వ త్రవ్వి అక్కల చెరువుకు కొంత నీటిని మళ్ళించితే, ఆ వూర్లో 100 యకరాలు ఇలా మొత్తం 1200 యకరాలు సాగవుతుంది.

విదారు వూళ్లకు జీవనాధారం కల్పించే యీ ప్రాజెక్టు నిర్మాణాదికములను, అధికారాకోత్పత్తి శాఖ క్రిందనైన తీసుకొని, వెంటనే యెస్టిమేట్లు వేయించి, పని ప్రారంభించవలెను.

—వై. ఆదెయ్య,
దొండ్లేరు వాగు ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి.

• • •

## మాచర్లవారిపాళెం రోడ్డు

మాది చెరువుతోట్టుగ్రామం. రోడ్డువుండిన బురదలో కాళ్ళుపీక్కొంటూ లాక్కొంటూపోవలసిందే. పెట్టిన అర్జీలు ఏమయ్యాయో! ఇకనైనా శ్రద్ధవహించి జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు యీ విషయంలో తగుచర్య జరిపించవలసిందిగా కోరుచున్నాము.

—ఒక రైతు


శాస్త్రీయమైన భృంగామలక తైలం

*

కల్పాశ్రమము
నెల్లూరు




స్థాపితము 1920
కుష్ఠు - బొల్లి
సుఖరోగాది చికిత్సాన్నిపుణులు
కేటలాగు - ఉచితము
రెడ్డి & కో., (రిజిష్టర్డు)
గోపాలపురం—తణుకు (గోదావరిజిల్లా)
(వయా తణుకు.)

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
ముఖము అసాధ్యంగావని చేస్తుంది. ఆవ్యాధినుండి మనుష్యుల విముక్తుల చేస్తుంది. తిరుగుటపడ వలసరంలేదు. వారంమందు. రు 7/- లు.
బొమ్మా కేశవులు,
పత్తిపాక (స్పెషలిస్టు) - సంతపేట—నెల్లూరు

గనోక్వీన్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మశీ రాజమండ్రి

శ్రీవాణీ బుక్ డిపో
స్టేషనర్సు అండ్ బుక్ సెల్లర్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు.
అన్నివిధముల స్టేషనరీసామానులు,
అన్ని రకాల పుస్తకములు దొరుకుచోటు.




# ఉదయగిరిలో క్షామం

ఉదయగిరి తాలూకాలో ఆహార పరిస్థితి క్లిష్టంగా వున్నదని, గత నాలుగు సంవత్సరాలుగా వర్షాలు లేనందున పంటలు ఎండిపోవడం జరిగిందని, బావులలోగూడా నీరు లేనందున యీ సంవత్సరం కండే ఆశలేదని, ఈ వారం రేషన్ డిపోలకు ధాన్యం సప్లయి కాలేదని పరిస్థితి దుర్భరంగా వుందని, వెంటనే వెయ్యి బస్తాల బియ్యాన్ని తాలూకాకు తరలించాలని, తాలూకా కాంగ్రెసు కార్యదర్శి పల్లకొండ ఓబయ్యగారు జిల్లా అధికార్లకు 25 తేది టెలిగ్రాం ద్వారా తెలియజేసిరి.

కలెక్టరు, జిల్లా సప్లయి ఆఫీసరు వెంటనే తగిన ఏర్పాట్లు గావింతురుగాక!

## బోగోలు కలరా: 4 మరణాలు

11–9–51 తేది గ్రామంలో కలరా వ్యాపించి ఇద్దరు ఆంగ్లోయిండియన్స్, ఇద్దరు చాకలివారు మరణించారు. అంతకుముందు రైల్వేకాలనీలో మరిద్దరు చనిపోయినట్లు తెలుస్తున్నది. తర్వాత క్రొత్త కాకిడిలేదు.

ఈ వారం రేషన్‌షాపులలో కార్డుకు శేరు బియ్యంమాత్రం యిచ్చిరి. అర్ధ కడుపుతో వుంటే కలరా వ్యాపించదనేమో ఆహారశాఖ యీ ఏర్పాటు చేసింది! కాయకష్టంచేసేవారు యీ రేషనుతో జీవించేదెట్లాగండి!

—ఓ. వి.

## అక్కంపేట పోస్టు

పదిమైళ్లు దూరానవుండు వెంకటాచలం మాకు పోస్టాఫీసు. అందువల్ల వుత్తరాలుగాని, పత్రికలుగాని చాల ఆలస్యంగా చేరుచున్నవి. మా గ్రామం మనుబోలు పోస్టాఫీసు క్రిందకు మార్చవలసిందిగా పోస్టల్ అధికారులకు ఎన్నో పర్యాయాలు విజ్ఞప్తులు పంపాము. దయచేసి ఇప్పటికైనా మార్చి, మాకు పోస్టల్ సౌకర్యం కలుగ చేయుదురుగాక యని ప్రార్థన.

—మునుబోలు నారపరెడ్డి.

## వీరంపల్లె బస్సు

రాకపోకల టైం నిర్ణితవిధంగా లేనందువల్ల ప్రయాణీకులు చాలా యిబ్బందిపడిపోతున్నారు. అదేమని అడిగితే మాయిష్టం అంటారు. ఇదేమిటో అధికార్లు కాస్త విచారించి తగిన చర్య జరుపుతారా? —ఒక ప్రయాణీకుడు

## వడ్లపూడి రోడ్డు

వీరంపల్లె, వడ్లపూడి రోడ్డునిర్మాణంలో జరుగుతున్న కుంభకోణం విషయం యిదివరలో ప్రస్తావించాము. కాని అధికారులుమాత్రం ఒక్కవ్యక్తి స్వార్థంకొరకు ప్రజలకుఅసౌకర్యం, ప్రభుత్వానికి వ్యయభరితమునైన మార్గానపోవుటకే ప్రయత్నిస్తున్నారట. ఇది చాల అన్యాయం. ప్రజలకోరే దగ్గరమార్గాన్నే నిర్ణయించి ఆందోళనకు అవకాశంలేకుండా చేయమని మా విజ్ఞప్తి.

## సర్వేపల్లి బియ్యంకరువు

యిదివరకు యిస్తుండిన ఏడు బస్తాలబియ్యం కోటాగూడా సున్నఅయింది. జనాభా 3200. శేరు పన్నెండణాల మొదలు రూపాయివరకు ధర. ప్రజలు అలమటించిపోతున్నారు. బ్లాక్ మార్కెట్ అధమై, గింజ బయటకనబడటం లేదు. చెప్పుకుంటే వినేదిక్కుగూడా కనపడదు. ఈ పరిస్థితుల్లో కడుపుకాలినవారు దోపిడీలక్కడ బయలుదేరుతారోనని భయంగా వుంది. ఏమిచేయమంటావురా భగవంతుడా?

—ఋణగ్రస్తుడు.

## కలిచేడు వర్తకులు

టి. సి. ఓ. వుత్తర్వుప్రకారం రెండు నెలల నాడు గుడ్డలబేళ్లు తెచ్చిపెట్టుకున్నాం. పంపకం బాధ్యత కానిస్టాబులపైవున్నది. మేము గుడ్డ తెచ్చివుంచినవిషయం వారికి తెలియపరచాము. కాని వారు ఇప్పటికీ అనుగ్రహించలేదు. ఈపరిస్థితుల్లో మేము వ్యాపారంచేసి జీవనంగడిపేదెట్లా? ప్రజలకు గుడ్డ దొరికేదెట్లా? సెలవియ్యండిస్వామీ!

—ఒక వ్యాపారస్థుడు.

## కనిగిరి గ్రామోద్యోగులు

తాలూకా అవసరమహాసభ 5–10–51 తేదీ జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన కనిగిరిలో జరుగును. సోదర గ్రామోద్యోగులందరూ విచ్చేయప్రార్థన

—మద్దాలి గురవయ్య.

## జిల్లా సోషలిస్టుల తీరు!

ఏపార్టీతో పొత్తుపెట్టుకున్నా, కమ్యూనిస్టు పార్టీగా కిమాత్రం పనికిరాదంటారు సోషలిస్టు నాయకుడు జయప్రకాష్.

కాని నెల్లూరుజిల్లా సోషలిస్టులుమాత్రం పాలిలో అఖిలపక్షసభ జరిపారట. అందులో కమ్యూనిస్టులుగూడా అవకాశమిచ్చారట. ఎంతబాగున్నదండీ మీ క్రమశిక్షణ!

అదిపోనీయండి కృష్ణా-పెన్నప్రాజెక్టు ఆంధ్రదేశానికి అన్యాయం చేస్తున్నదట. అందువల్ల పులిచింతల, కొత్తనమస్యలు అమలు పరచాలట. ఇది నెల్లూరుజిల్లాలో జరిగిన తీర్మానమేనా? నెల్లూరుప్రజల శ్రేయస్సుతో జరిగిన దేనా? అవిద్యలో, అజ్ఞానంలో గుడ్డిగా మాట్లాడే వ్యక్తులకరెనో, రాజకీయపు పెత్తులో ఎకిరించే నాయకులకరెనో యీజిల్లా సోషలిస్టు పార్టీ నాడు తీర్మానించడం హాస్యాస్పదం. అనుచితం, అవివేకం. ప్రాజెక్టుంతకాలను కొంత తెలుసుకొని, ఆ తర్వాత కావలిస్తే ఏ తీర్మానమైనా చేసుకోండిగాని, అశ్యక్తంగా చేస్తే అవహాస్యంగా వుండాదా!

## విడవలూరు సారస్వతసంఘం

హైస్కూలు సారస్వతసంఘ ప్రారంభోత్సవం, డాక్టర్ టి. పూర్ణానందరావుగారి అధ్యక్షతన 23 తేది జరిగింది. శ్రీ టి రాఘవయ్య బి. ఏ. బి. ఇడి. గారు వుపన్యసించిరి. తర్వాత విద్యార్థుల వినోద ప్రదర్శనములు జరిగినవి.

—పి కృష్ణమూర్తి.

## గోవిందరాజపురం

నెల్లూరుతాలూకా బంకీపల్లి మజరాలో క్రొత్తగాఏర్పడ్డ గ్రామమిది. రెండుమాసాలుగా రేషను ఇవ్వడంలేదు. గ్రామస్థులంతా పొలం ఫుటాగ్రికేట కూలినాలిచేసుకుంటూ డిపో మీద ఆధారపడినవారు. జిల్లా సప్లయి ఆఫీసరు మా దీనస్థితిని గమనించి సహాయపడ ప్రార్థన.

—గ్రామసేవాసంఘం.

—కొరత 11 వ పేజీలో


# క్రొత్త క వింత!

☆

పాతకాలపు ఫ్యాషన్లను చూచి నేటి నవనాగరీకపు ప్రపంచం నవ్వుతోంది. కాబట్టే, ప్రతి ఒక్కరు కాలోచితమయిన ఫ్యాషన్లు అవలంబిస్తారు

* * *

మీరూ నవ్వులపాలు కారాదంటే

ఆధునిక రకాల దుస్తులకు

నిలయమగు మా దుకాణానికి రండి!




దసరాకు సాటిలేని రకాలు

భిషగ్వర పండిత గండికోట దూర్వాస శాస్త్రి A.M.A.C. గారి

# సుకుమార రసాయనం

C. D. L. 520.

మలబద్ధమును రూపుమాపి సుఖవిరేచనము చేయును,

వికారముండదు — పథ్యములేదు

అబాల వృద్ధులు — గర్భిణీస్త్రీలుకూడా వాడవచ్చును.

శాంపిల్‌ప్యాకెట్టు 1-కి 0-2-6, డజనుపెట్టె రు. 1-8-0

8 తులాల డబ్బీ 1-కి 1-4-0, డజను రు. 12-0-0.

అన్ని షాపులలోను దొరకును.

మార్తాండ ఆయుర్వేద ఫార్మసీ, రాజమండ్రి

నెల్లూరుజిల్లాకు ఏజంట్లు:—

మారుతీ జనరల్ స్టోర్సు-ట్రంకురోడ్డు—నెల్లూరు


Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St., Nellore.